



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
సోమవారం 17 నవంబర్ 2025

## అక్రమ నిర్మాణాలు
# అడ్డుకోలేని యంత్రాంగం

## తనిఖీలు, నోటీసులు సరే చర్యలు మాత్రం లేవు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో, గ్రామపంచాయతీల ప్రాంతంలో, నియమావళిని బేఖాతరు చేస్తూ ఐదు అంతస్తుల నుండి ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న ఈ జీం2 పై నిర్మాణాలు, కమర్షియల్ కాంప్లెక్సులు, ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలు జరుగుతున్నాయి

**తనిఖీలు ఉన్నాయినోటీసులు ఉన్నాయి కానీ**



మిగతా 2 లో..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ,ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలోని ఆర్ఎస్ గార్డెన్స్ లో జరిగిన తమన్న గారి పుష్పలత ,శంకరప్ప కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులు ,అఖిల ,రవికుమార్ లను ,అక్షంతలు వేసి దీవించినారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి సంగమేశ్వర్ తో పాటు, వివిధ మండలాల నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.తమ్మన్నగారి శంకరప్ప కుటుంబం ,మంత్రి దామోదర రాజనర్సింహ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన
# స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి

**సిద్ధిపేట ప్రతినిధి/ చిన్నకోడూరు, మేజర్ న్యూస్......**

మండలం పరిధిలోని మల్లారం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు.ఇప్పటివరకు కొన్నది కేవలం ఐదు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమేనని,కొంటామని చెప్పింది 85 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు, కానీ ఐదు ఆరు లక్షలకే పరిమితమైందన్నారు.కొన్న వాటికి కూడా బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.దాదాపు 1200 కోట్ల రూపాయల వరకు ఏం ఎస్ పి పెండింగ్ లో ఉందన్నారు. దాదాపు 200 కోట్ల రూపాయల బోనస్ రావలసి ఉందన్నారు.24 గంటల్లో బోనస్ ఇస్తామని చెప్పారు.కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. పోయిన యాసంగి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చలిలో రైతులు పడిగాపులు కాస్తున్నారనీ, వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని సూచించారు.పోయిన యాసంగి, వానకాలం బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మక్క రైతుల పరిస్థితి దయనీయంగా

మిగతా 2 లో..



## హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత వర్ష జయంతి సందర్భంగా మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు కు సిద్దిపేట సత్య సాయి బాబా దేవాలయ వారు ఆదివారం రోజున ఆహ్వాన పత్రిక ను అందజేశారు.ఈ నెల 19 నుండి 23 వరకు జరిగే శత వర్ష జయంతి వేడుకలు సిద్దిపేట సత్య సాయి బాబా దేవాలయం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం స్వామి ప్రసాదాన్ని హరీష్ రావు కు అందజేశారు...



## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



2 లో..

## అక్రమ నిర్మాణాలు

# అడ్డుకోలేని యంత్రాంగం



(మొదటి పేజీ తరువాయి..)

**కట్టడి ఎక్కడ?**

గ్రామపంచాయతీ అధికారులు నిర్మాణాలపై పలు మార్లు తనిఖీలు చేసినట్టు చెబుతున్నప్పటికీ, వాస్తవానికి నేలమీద పనులు యథేచ్ఛగా సాగడమే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసినప్పటికీ, దానిపై అనుసరణ చర్యలు తీసుకోకపోవడం స్థానికుల అసంతృప్తికి దారితీస్తోంది.

**నేషనల్ హైవే వెంట వరుసగా పెరుగుతున్న ఫంక్షన్ హాల్స్**

మల్కాపూర్ శివారులోని నేషనల్ హైవే పక్కన ఫంక్షన్ హాల్స్ నిర్మాణాలు ఎడతెగని రీతిలో సాగుతున్నాయి. అగ్ని భద్రత, పార్కింగ్, వెన్టిలేషన్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వంటి మౌలిక నిబంధనలు పాటించడం లేదనే పిర్యాదులు వినిపిస్తున్నాయి.

**౦"ఫైర్ సేఫ్టీ లేకపోతే ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?"**

వ్యాపార సముదాయాల పెరుగుదల అధికారుల మౌనం ఎందుకు?కమర్షియల్ కాంప్లెక్సులు, షాపింగ్ యూనిట్లు, రెస్టారెంట్లు%-% చాలా వరకూ బిల్డింగ్ బై లాస్ ఉల్లంఘిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలు సాగుతున్న ప్రదేశాలను అధికారులు సందర్శించినా, పనులు ఆగడం లేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

స్థానికుల డిమాండ్ వెంటనే చర్యలు తీసుకోవాలి

ప్రజల అభిప్రాయం ప్రకారం:

అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు

ఫంక్షన్ హాల్స్‌కు అగ్ని భద్రత సర్టిఫికేట్ల తనిఖీ

గ్రామపంచాయతీ, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖల సమన్వయం

"కట్టడాలు చూసే వారు లేరా?" అంటూ ప్రజల ఆగ్రహం

"తనిఖీలు చేస్తామని చెబుతారు కానీ పనులు మాత్రం అలాగే కొనసాగుతున్నాయి. నోటీసులు ఇస్తారు, ఆపై చర్యలు ఏమీలేవు. అయితే నోటీసుల ప్రయోజనం ఏమిటి?" . మునిదేవుని పల్లి మనసాన్పల్లి కోనాపూర్ రెవెన్యూ గ్రామాల పరిధిలో భారీ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు వాటికి లోనికి ప్రధాన రహదారులు ప్రభుత్వ అసైన్డ్ భూముల నుండే రోడ్లు వేసుకున్నారు వెంచర్ల నిర్మాణాలకు రాత్రులు అక్రమంగా మట్టి తరలింపు చేస్తున్నారు గ్రేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకుండా చుట్టు ప్రహరీ గోడల నిర్మించి చుట్టుపక్కల వ్యవసాయ రైతులకు రోడ్లు లేకుండా చేసి ఇబ్బందులు గురి చేస్తున్న స సంఘటనలు ఉన్నాయి వెంచర్నిర్వాకులు ప్రాథమిక అనుమతులు రాగానే మౌలిక సదుపాయాలు రోడ్లు డ్రైనేజీయని కల్పించి గ్రామపంచాయతీ 10% రిజిస్ట్రేషన్ చేయించి పూర్తి అనుమతులు వచ్చాక ప్లాట్లు అమ్మాలి కానీ అందుకు విరుద్ధంగా ప్రాథమిక అనుమతులలో మొత్తం అమ్మేసుకుని పూర్తి నిర్మాణాలు చేయకుండానే నిర్వాహకులు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు అక్రమ నిర్మాలపై పూర్తి అనుమతులు లేకుండా కొనసాగుతున్న కట్టడాలపై ప్రభుత్వ భూముల రక్షణ పై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి

(మొదటి పేజీ తరువాయి..)

ఉందన్నారు.ఈ రాష్ట్రంలో మక్కలు పండించిన రైతులకు మక్క కొనుగోల్లను ఆలస్యం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎకరాల్లో మక్కలు పండించారన్నారు. మక్క రైతులకు డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్నారు.ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటాం అంటే కొన్ని జిల్లాలో 11, 12 క్వింటాళ్ల పత్తి పండితే వాళ్లు మిగిలిన పత్తిని ఏం చేయాలని ప్రశ్నించారు.ఒకవైపు జిన్నింగ్ మిల్ వాళ్ళు, మరోవైపు కేంద్ర ప్రభుత్వ సిసిఐ పత్తి కొనుగోలు సరిగ్గా చేయడం లేదని మండి పడ్డారు.పత్తి రైతులు అప్పులపాలు అయిపోయి రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.పోయిన యాసంగిలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు, ఈ ఏడాది తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట ప్రతినిధి/ కొమురవెల్లి, మేజర్ న్యూస్......**

కార్తీక మాసం ను పురస్కరించుకుని ఆదివారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి కుటుంబ సభ్యుల తో జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు వేదపండితులు కలెక్టర్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఆలయంలోకి తీసుకెళ్లి సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వేదపండితులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వచ్చే నెలలో జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం మరియు ఉగాది వరకు జరిగే జాతర ఏర్పాట్ల గూర్చి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



# కవిత వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు లో ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్ , మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి మీడియా సమావేశం.మెదక్ జిల్లా పర్యటనలో బాగంగా కవిత మాట్లాడిన తీరు సరికాదు..నారణ జమ్ముడు కేసీఆర్ కడుపున రాక్షసి పుట్టడం బాధాకరం లిక్కర్ కేసులో అడ్డంగా దొరికిన ఆమె నీతి వాక్యాలు వళ్ళేవేసింది....బి ఆర్ ఎస్ పార్టీ నీకు రాజకీయ జన్మ నిస్తే నువ్వు అలాంటి పార్టీ మీద కత్తి దూస్తున్నావు...ఎంపీగా ఓడిపోతే, నీకు పార్టీ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చింది...లిక్కర్ కేసులో అడ్డంగా దొరికితే నీకు పార్టీ అండగా ఉన్నది తప్ప. నిన్ను వదిలిపెట్టలేదు...ఏళ్లకు ఏళ్లు అధికారం, పదవులు అనుభవించి ఇప్పుడు అధికారం పోగానే రాళ్లు విసురుతున్నావు...

నీ స్వార్థం కోసం, నీ వ్యాపారాల కోసం, తల్లి లాంటి పార్టీ మీద, కన్న తండ్రి కేసిఆర్ గారి మీద, బిఆర్ఎస్ నాయకుల మీద నోరు పారేసుకుంటున్నావు...అధికారం పోగానే మీకు సామాజిక తెలంగాణ గుర్తుకు వచ్చిందా? అధికారం పోగానే మహిళా సాధికారత గుర్తుకు వచ్చిందా? 10ఏండ్ల తెలంగాణ లో అభివృద్ధి గుర్తుకు రాలేదా. .. జైలు గోడలు చూస్తే గానీ ఇవన్నీ గుర్తుకు రాలేదా...జాగృతి జనం బాట అని ఎవరికి మేలు చేస్తున్నావో ప్రజలందరూ చూస్తున్నారు...హరీష్ రావు గారు తండ్రిని కోల్పోయిన బాధలో కూడా జూబ్లీహిల్స్ ఎన్నికల విషయంలో ఎంత చేయాలో అంత చేశారు....డే 3 నుండే జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఒకవైపు తండ్రి చనిపోయిన బాధను దిగమింగుకుంటూ, వేలాదిగా తరలి వచ్చిన అభిమానులను కలుస్తూ... మరోవైపు ఉదయం సాయంత్రం జూబ్లీహిల్స్ ఎన్నికల పై సంబంధిత నాయకులతో సమీక్షలు నిర్వహించారు...2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయింది. అలాంటి కష్ట కాలంలో కూడా బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నది ఉమ్మడి మెదక్ జిల్లా... పది స్థానాలకు 7స్థానాల్లో %BRS% Âగెలిచింది అంటే అది హరీష్ రావు గారి వల్ల కాదా?...నిజామాబాద్ లో నువ్వు ఉండి ఏం చేశావు. నీ స్వార్థం కోసం, నీ ఆస్తులు పెంచుకోవడం కోసం, నీ వ్యాపార ప్రయోజనం కోసం ఆలోచించావు తప్ప ఏనాడైనా పార్టీ గురించి ఆలోచించావా?నిజామాబాద్ లో చెల్లని రూపాయి మెదక్ వచ్చి నీతులు చెబుతుందా?రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పనిచేసే బదులు, కాంగ్రెస్ కండువానే కప్పుకోవచ్చు కదా?...నువ్వు పోరాటం చేయాల్సింది ఎవరిమీద.. పజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మీద ...నువ్వు ఎవరి పక్షం.. ప్రతిపక్షమా అధికార పక్షమా..ప్రజల పక్షమా లేక రేవంత్ పక్షమా? సమాధానం చెప్పు దమ్ము ఉంటే...నువ్వు నిన్న విమర్శలు చేసిన బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ గారితో గెలుపులో ఉన్నారు ఇప్పుడు ఓటమిలోనూ ఉన్నారు. కేటీఆర్ అయినా హరీష్ రావు అయినా గెలుపులో పార్టీతో, కేసీఆర్ తో ఉన్నారు, ఓటమిలో కూడా ఉంటున్నారు నువ్వు మాత్రం గెలుపులో ఉండి అధికారం అనుభవించి ఇప్పుడు ఓటమిలో వెళ్లిపోయావు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోతే ఎందుకు అంత సంబరం.కర్మ అంటున్నావు.. నువ్వు జైలుకు వెళ్లడం నీ కర్మ కాదా? నువ్వు ఎంపీగా ఓడిపోవడం నీ కర్మ కాదా?ఇప్పుడు వెన్నుపోటుదారురాలిగా మిగిలిపోతుండడం నీ కర్మ కాదా? నువ్వు ఎవరు వదిలిన భానమో, ఎవరి మేలు కోసం పని చేస్తున్నవో అందరికీ తెలుసు...కవిత మాట్లాడిందే రేవంత్ మాట్లాడుతడు, రేవంత్ మాట్లాడింది కవిత మాట్లాడుతది. ఇద్దరిదీ ఒకే మాట, ఒకే బాట. సరే ఎవరి రాజకీయాలు వాళ్ళవి. కానీ చిల్లర మాటలు మానుకుంటే మంచిది.కవిత నువ్వు ఒకటి గుర్తుపెట్టుకో...నువ్వు ఇంత నీచంగా ప్రవర్తిస్తున్న..ఇప్పటి వరకు నిన్ను బిఆర్ఎస్ పార్టీ ఒక్క మాట అనకపోవడానికి కారణం కేసీఆర్ గారి ముఖం చూసి. ..తన అనుచరులు తీన్మార్ మల్లన్న ఆఫీసు మీద దాడి చేస్తే కవిత పై చర్యలు తీసుకోదు ఈ ప్రభుత్వం? లేకుంటే లక్షల మంది నాయకులు, కార్యకర్తలు నిన్ను ఉతికి ఆరేస్తారు. నిన్ను బయట తిరగనివ్వరు.కెసిఆర్ గారి మీద, కేటీఆర్ గారి మీద, హరీష్ రావు గారి మీద, బిఆర్ఎస్ నాయకుల నోరు పారేసుకోవడం మానేయ్.ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకో.. లేకుంటే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం.

# ప్రకృతి ఒడిలో ఆనందంగా గడిపిన వసతి గృహం విద్యార్థులు





**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని వసతి గృహలలో ఉంటున్న విద్యార్థులు గ్రామీణ నేపథ్యం కలిగి ఉన్నప్పటికీ ఇంటికి దూరంగా ఉండటం పాఠశాలలో,వసతిగృహాలలో ఎల్లప్పుడూ చదువులు అంటూ,అప్పుడప్పుడు ఆటపాటలు అక్కడి వరకే పరిమితం కావడం వల్ల మానసికంగా ఇబ్బందులకు గురికాకూడదనే ఉద్యేశంతో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులను ఆదివారం నాడు పిక్నిక్ తీసుకెళ్లడం జరిగింది,ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతిలో మమేకమై వివిధ రకాల పంటలు,మొక్కలు,జంతువులను పరిశీలిస్తూ,చెట్ల కింద చెట్ల పైన ఆడుకుని తమ బాల్యపు జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు,ఆ తర్వాత కాసేపు నృత్యం చేసి ఆనందపడ్డారు. సామూహికంగా ప్రకృతిలోనే వనభోజనాలను చేసి ప్రకృతి నిఆస్వాదించారు,భోజనాలఅనంతరం సమూహాలుగా విడిపోయి ఆటపాటలతో సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈయొక్క కార్యక్రమం లో వసతి గృహము వార్డెన్ వంశీకృష్ణ ,ట్యూటర్ శివశంకర్, వాచ్ మెన్ మొగులయ్య, పుష్పలత పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీకి చెందిన శ్రీమతి. ఊరడి సుగుణ శ్రీ. శే. నరేందర్ ల ఏకైక పుత్రుడు నవీన్ కుమార్ చందన ల వివాహం బాలాజీ గార్డెన్స్ నందు నిర్వహించారు. ఇట్టి పెళ్లి వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య తిథులుగా తన అనుచర గళంతో విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో 6వ వార్డు సిద్దాపురం కాలనీ కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గుండు రవి, మిత్రులు బూస శేఖర్, గురుగుల నాగరాజ్, మారేపల్లి నర్సింలు, వినయ్, కార్తిక్, కిరణ్ గౌడ్, రాగం అనిల్, తాలెల్మ రాము, కర్చర్ల హరీష్ కుమార్, సోమ శంకర్, చందు, సిద్దాపురం కాలనీ వాసులు మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## పరామర్శ

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం నాగదార్ గ్రామ మాజీ ఎంపిటిసి ఎమ్లీ బాయి కుమారుడు వసురం మరియు అదే గ్రామానికి చెందిన పోలీస్ పటేల్ ఉదయ్ తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగ్రహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్లు గోవింద్, పండరి, మాజీ ఎంపీటీసీ గోపి నాయక్, మాజీ ఉపసర్పంచులు సాయిలు, అడివప్ప, నాయకులు నారాయణ,రామ్ గోండ తదితరులు పాల్గొన్నారు

## చాయ్ బాక్స్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండలం ఖానాపూర్ (బి) గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిలు నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాది చాయ్ బాక్స్ ను ఆదివారం ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ సర్పంచులు ఈశ్వర్, పండరి పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, నాయకులు జనార్దన్ రెడ్డి, నారాయణ, అశోక్, ప్రవీణ్, సామెల్ తదితరులు పాల్గొన్నారు



# బిసి లకు 42శాతం రిజర్వేషన్‌ల సాధనకై న్యాయ సాధన దీక్ష




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

బీసీలకు రాజకీయ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై సంగారెడ్డి జిల్లా కేంద్రం నటరాజ్ టాకీస్ వద్ద గల తెలంగాణ దీక్ష స్థల్ లో బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో న్యాయ సాధన దీక్ష చేపట్టడం జరిగింది దీక్ష లో భాగంగా వక్తలు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ వెంటనే ఆమోదం తెలుపాలని, బీసీ రిజర్వేషన్ల బిల్లు ను9 వ షెడ్యూల్ లో చేర్చలని బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల కు చట్ట బద్దత కల్పించాలని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు రాజ్యంగా ప్రక్రియ ద్వారా బీసీ రిజర్వేషన్ల ను పెంచి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల ను కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి న్యాయ సాధన దీక్ష కు బీసీ జే ఏ సి చైర్మన్ పి ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో జరుగగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వైస్ చైర్మన్ శ్రీధర్ మహేంద్ర వర్కింగ్ చైర్మన్ గోకుల్ కృష్ణ కన్వీనర్ పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ డాక్టర్ శ్రీ హరి లక్ష్మీ కో కన్వీనర్లురాజేశ్వర్ స్వామి చంద్రయ్య స్వామి నిజాముద్దీన్ రషీద్, శ్రీకాంత్ సుధాకర్ గౌడ్ సుదర్శన్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాషా, చాకలి హనుమంత మంజుల గౌడ్,నాగరాణి మంగ గౌడ్ మానస %దీ% సంజీవ్ ప్రభు జావిద్ గోపాల్ సంగమేశ్వర గౌలీ శ్వర్ బిక్షపతి రామచందర్ పాండురంగం రవి ఎం రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# పెళ్లికి హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**కొండాపూర్ మేజర్ న్యూస్**



ఇరవై సంవత్సరాల క్రితం పక్కపక్క మండలాల్లో ఒకేసారి ఎంపీపీగా ఎన్నికై ప్రజాసేవలో ముద్రవేసిన చిలకాల మిత్రులు, కొండాపూర్ మాజీ ఎంపీపీ డప్పు యాదయ్య చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యల మధ్య సాగుతున్న స్నేహబంధం మరోసారి వెలుగులోకి వచ్చింది. తమ ఆత్మీయ మిత్రుడి కుటుంబ సంతోషానికి భాగస్వామ్యమవుతూ చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య హాజరై డప్పు యాదయ్య కూతురు వివాహానికి ఆశీర్వాదాలు అందించారు. వివాహ వేడుకలో ఎమ్మెల్యేను గౌరవపూర్వకంగా స్వాగతించిన మిత్రుడు యాదయ్య “పదవులు మారినా, బాధ్యతలు మారినా %-% స్నేహం మాత్రం మారకుండా కొనసాగుతున్న గొప్ప ఉదాహరణ ఇదే” అని ఆనందం వ్యక్తం చేశారు. నాయకుల అనుబంధాన్ని ప్రశంసిస్తూ, “ఇలాంటి స్నేహం రాజకీయాలకు మించి మనిషితనాన్ని చాటుతుంది” అని అభిప్రాయపడ్డారు.. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయాలకు అండగా ఎమ్మెల్యే...

## దేవాలయం ఆవరణలో నూతన గదుల నిర్మాణానికి శంకుస్థాపన...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఇసుక బావి మల్లన్న దేవాలయం ఆవరణంలో ఆదివారం నూతన గదులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయ నిర్మాణాలకు ముందుండి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రోత్సాహం చేస్తున్నాం అని తెలిపారు. ఆధ్యాత్మిక సేవలో ఎమ్మెల్యే నూతన గదులకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. భక్తులకు వసతులు పెంచేందుకు గదుల నిర్మాణం కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన గదుల నిర్మాణంతో ఆలయం సందర్శించే భక్తులకు సౌకర్యాలు మెరుగు కానున్నాయని అధికారులకు తెలిపారు. శంకుస్థాపన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందాం అని తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తులసి రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మన రామాయణం బ్రోచర్ ఆవిష్కరణ



**కొండపాక, మేజర్ న్యూస్...**

రి. ఆధునిక యుగంలో సాంకేతిక పై దృష్టి సారించిన యువతకు మన పురాణాలు, ఇతిహాసాలు, వాటి గొప్పతనం తెలియాల్సిన అవసరం ఉందని లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ వ్యవస్థాపకుడు కోణం శ్రీకాంత్ స్పష్టం చేశారు. రామాయణం ఇతిహాసంపై రూపొందించిన మన రామాయణం బ్రోచర్ను దుద్దెడ స్వయంభూ శంభు దేవాలయంలో ఆదివారము పలువురు ప్రముఖులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. విద్యార్థి దశ నుండే చిన్నారులు రామాయణం పై ఆసక్తి పెంపొందించుకునే ఉద్దేశంతో బ్రోచర్ను రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్రోచర్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాస్, వాసరి లింగారావు, జగ్గు మల్లారెడ్డి, బాకీ ప్రభాకర్, పంజా చిరంజీవి, మంచాల కృష్ణమూర్తి, పెద్ది కుమార్, గున్నాల వెంకటేశం, పెద్దంకుల శ్రీకాంత్, పెద్ది నాగరాజు, చెంద్రోజు వనజ, మిద్దె రమేష్, కోనమ్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసుల వనభోజనాల సంబరాలు...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



కార్తీక మాసం పురస్కరించుకొని ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి భగవాన్ కాలనీ వాసుల, వనభోజనాల సంబరాలు అంబరాన్ అంటాయి..రవీందర్ రెడ్డి రాజ్ దీపక్ సింగ్ శ్రీకాంత్ రెడ్డి రాజశేఖర్ సతీష్ ల ఆధ్వర్యంలో ఘనంగా కార్తిక మాస వనభోజనాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. పచ్చని వాతావరణం లో కుటుంబాలతో కలిసి ఆనందంగా గడిపిన కాలనీ కుటుంబం అని వారు తెలిపారు. మహిళలు యువత పిల్లలు అందరూ కలిసి సరదా ఆటపాటలతో కార్యక్రమాన్ని రంగరించారు. వంటల పోటీలు సాంప్రదాయ వంటకాలతో వనభోజనం విశేష ఆకర్షణంగా నిలిచింది. కాలనీ సభ్యుల ఐక్యత సహకారం వనభోజన కార్యక్రమంలో మరింత వెల్గొందింది. మొత్తం కుటుంబాలు కలిసి గడిపిన స్నేహ సమ్మేళనంగా వనభోజనం నిలిచింది. సాయి భగవాన్ కాలనీ సమైక్యంతో జరిగిన వనభోజన వేడుకలు ఘనంగా జరుపుకున్నాం అని తెలిపారు. సాయి భగవాన్ కాలనీ మన భోజనాలు నవ్వులు నాట్యం విందు ఏర్పాటు చేసాం అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు చిన్నారులు అసోసియేషన్స్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే జిల్లా స్థాయి ఐక్యతా మార్చ్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో భాగంగా నేడు జిల్లా స్థాయి ఐక్యతా మార్చ్ (పాదయాత్ర) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి ఆదివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ రోజు ఉదయం 9:00 గంటలకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుండి ప్రారంభమై, ముస్తాబాదు చౌరస్తా మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు పాద యాత్ర ఉంటుందన్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై, ఐక్యతా మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ముఖ్య అతిథి రఘునందన్ రావు పత్రికా ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించి, జాతీయ కార్యక్రమాన్ని ముగిస్తారని అన్నారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు, యువకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు,నాయకులు తరలి రావాలని పిలుపు నిచ్చారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు.



**దుబ్బాక మేజర్ న్యూస్:..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో దుబ్బాక మున్సిపల్ పట్టణానికి 15 కోట్ల నిధులు విడుదల అయ్యాయని అన్నారు. దుబ్బాక మున్సిపల్ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి జరగకుండా చేయాలని ఉద్దేశంతోనే బి ఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నరన్నారు. గత పది సంవత్సరాల పాలనలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు తీసుకువచ్చింది. అభివృద్ధి ఎంత చేసిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ కాలం గడుపుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేయకుండా చిల్లర రాజకీయాలు మానుకోవాలని అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి ఒక్క నిధులను ఈ ప్రజా పాలనలో ప్రజలకు అందజే యాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఈట్టి కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ దుబ్బాక మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి రాంచంద్ర రెడ్డి సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.

# అర్జునపట్ల,కమలాయిపల్లి గ్రామాలకు చేర్యాల పోలీస్ సేవలు



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం పరిధిలోని అర్జునపట్ల మరియు కమలాయిపల్లి గ్రామాలను ఇకపై చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మారుస్తున్నట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ రెండు గ్రామాలు గతంలో భౌగోళికంగా చేర్యాల మండలంలో ఉన్నప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసం మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండేవి. ఈ సందర్భంగా, గ్రామస్తులకు నూతన పరిధి గురించి తెలియజేయడానికి మరియు పోలీస్ అధికారులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అర్జునపట్ల గ్రామంలో ఒక ప్రత్యేక సమావేశం జరిపారు . పరిపాలనాపరమైన, భౌగోళిక పరమైన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రెండు గ్రామాలను ఇప్పుడు చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చారు అని తెలిపారు . ఈ మార్పు వల్ల గ్రామస్తులకు పోలీస్ సేవలు మరింత త్వరగా, అందుబాటులో లభిస్తాయని అధికారులు తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు లేదా ఫిర్యాదు చేయాల్సి వచ్చినప్పుడు, వారు ఇకపై దగ్గరలోని చేర్యాల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ నూతన మార్పు పట్ల అర్జునపట్ల, కమలాయిపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను , చేర్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ నవీన్ , మరియు మద్దూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ షేక్ మహబూబ్ ,మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



సిద్దిపేట పట్టణ వైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.. కొన్ని ఏళ్ల తరువాత పట్టణ వైశ్య సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం సమాజానికి కొత్త ఉత్సాహా%శీ% కలిగిస్తోందన్నారు. ఈ కొత్త కార్యవర్గం సమాజ శ్రేయస్సు కు మంచి కార్యక్రమాలు చేసి వైశ్య సంఘం అభివృద్ధి కు పాటు పడాలని అందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ సమాజానికి ఉంటుందని చెప్పారు.. అనంతరం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తు వారిని శాలువా తో ఘనంగా సత్కరించారు...

## కడవేరుగు బ్రిడ్జికి రోడ్డు మరమత్తులు చేయించిన మాల్యాల వేణుమోహన్ గుప్త



**చేర్యాల మేజర్ న్యూస్ ...**

చేర్యాల మండలం కడవేరుగు బ్రిడ్జి వద్ద రోడ్డు మరమ్మత్తులు చేయించిన మాల్యాల వేణుమోహన్ గుప్తా. ఆయన మాట్లాడుతూ చేర్యాల నుండి కడవేరుగు,పోతిరెడ్డిపల్లె, నాగపురి,యాదగిరిగుట్ట,హైదరాబాద్ కు,వెళ్లే ఈ రహదారి పై నిత్యం వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తుంటారని,ఇదే రహదారిలో కడవెరుగు వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తయిందని, రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా కాంట్రాక్టర్ వదిలేశాడని ఈ రహదారిపై ఇతర గ్రామాలకు వెళ్లే వాహనదారులు,గ్రామస్తులు,తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ప్రజలు పడుతున్న బాధలు చూడలేక ఆదివారం రోజున సుమారు ఇరవై ఐదు వేల రూపాయల విలువగల మట్టి,మొరం, పోయించానని వారు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మాల్యాల వేణు గుప్తా, పోతిరెడ్డి పల్లె గ్రామంలోనేకాక, అనేక సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. బ్రిడ్జి వద్ద రోడ్డు మరమ్మత్తులు పనులు చేయించడం చాలా అభినందనీయమని, శాలువాతో సత్కరించారు .నిత్యం ప్రజల్లో ఉండి సేవా కార్యక్రమాలు చేస్తున్న మల్యాల వేణుమోహన్ గుప్త రాజకీయాల్లోకి వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటస్వామి,పెంబర్ల రాము,తిరుపతి,కత్తుల ప్రభాకర్ రెడ్డి,లింగంపల్లి సురేష్,కొక్కొండ రాములు,ఆరుట్ల వినీత్, బాగోతం బాలచంద్రం, కడవేరుగు గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇతర గ్రామాల ప్రజలు,పాల్గొన్నారు.

## అనేకపథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కొండపాక మేజర్ న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన రాజంపల్లి చౌరస్తా నుండి జప్తినాచారం గ్రామం నుండి కొండపాక వరకు 3.5కిలోమీటర్ల రోడ్డు 90 లక్షలు నిధులతో ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గం లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆయన అన్నారు ప్రజల సౌకర్యార్థము ఏర్పాటు చేయడము ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజల కొరకు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఉచిత కరెంటు రేషన్ కార్డుల పంపిణీ 10 లక్షల ఆరోగ్యశ్రీ మరియు పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వాళ్లే అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగారావు సుదర్శన్ మహాదేవ్ మంచాల చిన్న శ్రీనివాస్ యువత వైఎస్ అధ్యక్షులు ప్రభాస్ చిరంజీవి శ్రీకాంత్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ కుటుంబానికి మూలధనం మహిళే..

**సంస్కార బాధ్యత అమ్మ అమ్మదే.**

**సనాతన ధర్మం కాపాడాలి.**

**పాశ్చాత్య సంస్కృతి విడనాడాలి.**

**రామాయంపేటలోని సప్తశక్తి సంఘ కార్యక్రమంలో..**

**ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భారతీయం సత్యవాణి.**



**రామాయంపేట, మేజర్ న్యూస్:**

భారతీయ కుటుంబానికి మూలధనం మహిలే అని సామాజిక ఆధ్యాత్మికవేత్త భారతీయం సత్యవాణి అన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ కేవలం భారత దేశంలోనే ఉందన్నారు.దానిని విచ్ఛిన్నం చేయడానికి పాశ్చాత్య శక్తులు అనేక రకాలుగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. స్థానిక శ్రీ అశోక్ సింఘాల్ శిశు మందిర్ లో ఆదివారం "సప్తశక్తి సంగం" జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా భారతీయం సత్యవాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలను అత్యంత సమర్థంగా నిర్వహించే శక్తి మహిళకే వుంటుందని, భావి భారత పౌరులుగా, దేశ భక్తులుగా, ఆదర్శ పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడంలో మహిళ పాత్రే అత్యంత కీలకమన్నారు. పిల్లలకు దేశభక్తుల విజయ గాథలు, ఆధ్యాత్మిక కథలను నిత్యం చెబుతూ వుండాలన్నారు. కుటుంబంలోని స్త్రీ కూడా వీర నారీమణులు, గొప్ప గొప్ప మహిళల కథలను నిత్యం వింటూ వుండాలని సూచించారు. దీని ద్వారా దేశ రుణం తీర్చుకున్నవారు అవుతారన్నారు.ఇంతటి శక్తిమంతమైన మహిళను ఇప్పటి సినిమా వ్యవస్థ తప్పుగా చిత్రీకరిస్తోందని, నేటి తరం సినిమాలు కుటుంబ వ్యవస్థను ఛిద్రం చేస్తోందని, దీని ద్వారా పిల్లల ఎదుగుదల ఆగిపోతోందన్నారు.లవ్ జిహాద్ హిందూ కుటుంబానికి ఓ సవాల్ గా పరిణమించిందని, దానిని ఆపే శక్తి ఒక్క కుటుంబ వ్యవస్థకే వుందని నొక్కి చెప్పారు.పిల్లల ఎదుగుదలకు చదువుతో పాటు సంస్కారం కూడా తోడవ్వాలని, ఈ సంస్కారం అందించడానికి శ్రీ సరస్వతీ శిశు మందిరాలు నిత్యం పనిచేస్తూనే వున్నాయని, శ్రీ సరస్వతీ శిశు మందిరాల ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులు అందుతున్నారని, వాటిని నడిపించే బాధ్యత సమాజంపై వుందన్నారు. మాతృత్వం అనేది లేకుంటే సమాజం అధోగతి పాలవుతుందని, దానిని కాపాడాల్సిన బాధ్యత మహిళదేనని సత్యవాణి అన్నారు.సప్త శక్తి సంగం ప్రభారీ శారదా దయానిధి మాట్లాడుతూ వేదకాలం నుంచి కూడా స్త్రీ శక్తిరూపిణిగానే వుందని, మహిళలు ఎక్కడైతే గౌరవిస్తారో అక్కడ దేవతలుంటారని పేర్కొన్నారు. స్త్రీ బాధ్యత మరెవ్వరు కూడా నిర్వహించలేరని, ఆ స్థానాన్ని కూడా ఎవ్వరూ భర్తీ చేయలేరని కూడా అన్నారు. సంపదలు, సమృద్ధికి, పురుషుని సద్గుణాలకు కూడా స్త్రీయే ఆధారమన్నారు. అర్ధనారీశ్వర తత్వం మన భూమిలోనే వుందన్నారు.సరస్వతీ విద్యాపీఠం ప్రాంత కార్యదర్శి అనఘా వేంకట లక్ష్మి గారు మాట్లాడుతూ మహిళల్లో దాగివున్న శౌర్య, వీర గుణాలను తిరిగి గుర్తు చేయడానికే శ్రీ సరస్వతీ విద్యాపీఠం సప్తశక్తి సంగం నిర్వహిస్తున్నామని వివరించారు. కుటుంబానికి కేంద్ర బిందువు తల్లే అని, తల్లిని పిల్లలు కచ్చితంగా అనుకరిస్తూనే వుంటారని, అందుకే కుటుంబానికి తల్లే మూలమని వివరించారు. పిల్లలకు సద్గుణాలు తల్లి నుంచే ఎక్కువగా వెళ్తాయని, లోక కల్యాణం, పర్యావరణం, నీతిమంతమైన సమాజానికి ఆధారం స్త్రీయే అని వేంకట లక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అశోక్ సింగల్ శిశు మందిర్ ప్రిన్సిపాల్ కవిత,సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై రాజకీయాలు కాదు..రాజ్యాంగ సవరణ చేయండి..



**రాజకీయాల నిజ రంగు బయటపెట్టిన ఉప్పరీ శేఖర్ సగర...**

**రామాయంపేట మేజర్ న్యూస్**

తెలంగాణలో బీసీలకు రాజ్యాంగబద్ధమైన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో ఏ రాజకీయ పార్టీకీ చిత్తశుద్ధి లేదని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరీ శేఖర్ సగర విమర్శించారు.బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రన్ ఫర్ సోషల్ జస్టిస్' కార్యక్రమం బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్ద ప్రారంభమై ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఉప్పరీ శేఖర్ సగర మాట్లాడుతూ, బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో చర్చ ప్రారంభించి, బిల్లు ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేయాల్సిందే. నిజంగా రాజకీయ పార్టీలకు మంచి సంకల్పం ఉంటే ఇది సాధ్యమే, అని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, వి. హనుమంతరావు, గణేశాచారి, రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు, సగర, బంగారు ఆంజనేయులు, సగర, సంతోష్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి, సగర, యువజన సంఘం అధ్యక్షులు ఎర్రిశెట్టి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు కిందకు దూసుకెళ్లిన కోళ్ల వ్యాను

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల తాత్కాలిక వంతెన వద్ద అదుపుతప్పి కోళ్ల వ్యాన్ కల్వర్టులోకి దూసుకెళ్లింది. ఈ మేరకు వ్యాన్ డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట నుండి రామాయంపేటకు వెళ్తున్న కోళ్ల వ్యాన్ రోడ్డు బాగుందని స్పీడ్ గా వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదాన్ని చోటు చేసుకుందన్నారు.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. భారీ వర్షాలకు కల్వర్టు కృంగిపోయి తాత్కాలిక కల్వర్టు ఏర్పాటు చేయడంతోనే నిత్యం వాహనదారులు రోడ్డు బాగుందనే ఉద్దేశంతో స్పీడ్ రావడం వల్ల అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెల్లడం జరుగుతుందని డ్రైవర్ తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కంటారెడ్డి తిరుపతి రెడ్డి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్న గారి లాల గౌడ్(53)కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోడపట్ల మల్లేశం తండ్రి బుడపట్లఎర్ర మల్లయ్య(80) అనారోగ్యంతో మరణించడం జరిగింది.అలాగే నగరం గ్రామానికి చెందిన సురేష్,కు కరెంట్ షాక్ గాయలైన ఆయ నను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.కల్వకుంట కు చెందిన నేరోళ్ళ బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,మావురంరాజు, నరేందర్ నాయక్,సుభాష్ నాయక్, ఎల్లం యాదవ్,దుర్గయ్య,శివ, మంగలినర్సింలు,రాజు నాయక్,మహేష్,రాజు, అంజయ్య,లింగం,రెడ్డిశెట్టి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ కోసం 20 గుంటల భూమి దానం

## 35 సంవత్సరాల నుండి బస్టాండ్ మంజూరు చేయలేదు

## బస్టాండ్ కట్టించండి లేదా నా భూమి నేను వాపస్ తీసుకుంటాను



**రామాయంపేట మేజర్ న్యూస్**

గ్రామ ప్రజల కోరిక మేరకు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిజాంపేట నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే బస్టాండ్ లేక ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని బస్టాండ్ ఆర్టీసీ అధికారులు కట్టించినట్లయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరమవుతాయని చదువుకునే విద్యార్థులకు కూడా ఎంతో సులభంగా ఉంటుందనే దృష్టితోనే మెదక్ జిల్లా ఆర్టిసి అధికారులకు 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని మండల కేంద్రానికి చెందిన చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాంపేట గ్రామస్తులకు రోడ్డుమీద నిలవడానికి నీడ లేక వర్షంలో తడుస్తూ ఎండలో నిలబడుతూ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే దృష్టితో ఆర్టీసీ అధికారులకు నా యొక్క సొంత పట్టా భూమిని ఆర్టీసీ అధికారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కాని అధికారులు కానీ నిజాంపేట గ్రామంలో బస్టాండ్ కట్టించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 35 సంవత్సరాల నుండి 20 గుంటల భూమి ఆర్టీసీ అధికారుల పేరు మీదనే ఉన్నదని 6 నెలల క్రితం బస్టాండ్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ ఆర్టీసీ అధికారులు కట్టించడం జరిగిందని ఇప్పటివరకు బస్టాండ్ ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వము 10 సంవత్సరాలు కాలయాపన చేసింది కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నందున ఈ ప్రభుత్వంలోనైనా మండల కేంద్రంలో బస్టాండు మంజూరు చేసి కట్టించాలని లేనియెడల అట్టి స్థలాన్ని నేను తిరిగి స్వాధీనం చేసుకుంటానని అన్నారు.



# వాట్సాప్ లింక్ ఓపెన్ చేస్తే డబ్బులు మాయం

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన భారీ నష్టం

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కటికెల నర్సింలు సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ. 24,100/- నష్టపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్సింలు నవంబర్ 12వ తేదీ తన మొబైల్‌కు వచ్చిన ఒక వాట్సప్ గ్రూప్ "యూనో యాప్" సంబంధిత 205 లింక్ ను నమ్మి క్లిక్ చేసి ఆ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినట్లు తెలిపారు. ఆ తరువాత తక్షణమే అతని బ్యాంక్ ఖాతా నుండి ?27,108/- రూపాయలు డెబిట్ అయ్యాయి. దాదాపు 25 నిమిషాల తరువాత మరో ?26,000/- డెబిట్ అయినట్టు %ఫూ% మెసేజ్, అలాగే ?1,100/- డెబిట్ అయినట్టు మరో ఫేక్ మెసేజ్ రావడంతో ఫోన్ హ్యాక్ అయ్యిందని నర్సింలుకు అనుమానం వచ్చింది. వెంటనే ఆయన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. మొత్తంగా ?24,100/- ను గుర్తు తెలియని మోసగాళ్లు కాజేశారని బాధితుడు తెలిపాడు. ఈ మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతోందని ఎస్ఐ శివానందం తెలిపారు.



# చలికాలంలో వాము ఆకుల ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు..!



వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వాము ఆకు సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

ప్రకృతిలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ మొక్కలు, మూలికలు అనేకం ఉన్నాయి. కానీ, మనం వాటిని పెద్దగా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుంటాం. అలాంటి వాటిల్లో వాము ఆకు ఒకటి. ఈ ఆకు వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని నిపుణులు చెబుతున్నారు. వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వాము ఆకు సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఆకు తింటే జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. ఈ ఆకుతో అధిక రక్తపోటు సైతం నియంత్రణలోకి వస్తుంది.ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.ఐరన్ లోపంతో బాధపడుతున్నవారు వాము ఆకులని తింటే ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. దీంతో రక్తహీనత దూరమవుతుంది. మహిళల్లో ఎదురయ్యే పీరియడ్స్ నొప్పిని తగ్గించటంలో కూడా వాము ఆకులు హెల్ప్ చేస్తాయని చెబుతున్నారు. వీటిని తింటే పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి తగ్గుతుందని అంటున్నారు. వాము ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. వాము ఆకులని నమిలితే నోటిలోని బ్యాక్టీరియా కూడా తగ్గుతుంది. కావిటీస్, నోటి దుర్వాసన, ఇతర నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

కొవ్వును కొవ్వొత్తిలా కరిగించే బెండకాయనీళ్లు,30 రోజులు ఇలా వాడితే

వాము ఆకు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ రెండు ఆకులు నమలడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది.ఈ ఆకులు తరచూగా తింటే శరీరం నుండి ట్యాక్సిన్స్ బయటికి వెళ్లిపోతాయి.. అందుకోసం వాము ఆకులని తేనె, వెనిగర్‌తో కలిపి తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..దీంతో కిడ్నీల్లో రాళ్ళ సమస్య కూడా తగ్గుతుందని అంటున్నారు.. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. వాము ఆకు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ రెండు ఆకులు నమలడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది.

## కొల్చారంలో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన బై ఎలక్షన్లలో విజయం సాధించడంతో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు అనంతరం ఒకరికి ఒకరు స్వీట్ తినిపించుకొని జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు కొల్చారం మండలం పార్టీ సీనియర్ నాయకులు మరియు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ గవర్నమెంట్ లో 10 సంవత్సరాలు చేయలేని పని కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు చేస్తున్నటువంటి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని అన్నారు ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన గుర్తు చేసుకున్నారు రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారు

# మదన్మోహన్ కృషి మరువలేనిది

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి..... మార్క సతీష్ గౌడ్....



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

మరచిపోలేని గొప్ప నాయకుడు మదన్మోహన్ అని ఆయన ఎల్లప్పుడూ సిద్ధిపేట నియోజకవర్గ ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్క సతీష్ గౌడ్ అన్నారు. మదన్మోహన్ జయంతి సందర్భంగా ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో మదన్మోహన్ ప్రియ శిష్యుడు మార్క్ సతీశ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్ధిపేట కీర్తిని ఢిల్లీకి చాటిచెప్పిన మహెూన్నతమైన నాయకుడు మదన్మోహన్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని సిద్దిపేట నుంచి ఉద్యమం ప్రారంభించారనీ అన్నారు. మాజీ మంత్రి కీశే మదన్మోహన్ చేసిన కృషి మరువలేనిదన్నారు. సిద్ధిపేట అభివృద్ధికి పునాది వేసి తనదైన శైలిలో పాటు పడ్డారు అని అన్నారు. సిద్ధిపేట ప్రాంత ప్రజలకు 30 వేలకు పైగా ఉపాధి కల్పించిన మహనీయుడు అని ఆయన దగ్గరికి ఉపాధి కావాలని వెళ్లితే తప్పకుండా సహాయం చేసే గొప్ప మనస్సు కలిగియున్న నాయకుడు అని అన్నారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరం అని చెప్పారు . రాబోయే తరాల వారు మదన్మోహన్ ఆశయాలను ముందుకు తీసుక్ వెళ్ళాలి అని అన్నారు. త్వరలోనే ముస్తాబాద్ చౌరస్తా వద్ద మదన్మోహన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అని, చౌరస్తాకు మదన్మోహన్ చౌరస్తా గా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం లక్ష్మి ,సఖి ఆనంద్ ,గంప మహేందర్ రావు ,గంప వేణు ,చాంద్ మియా, కలీముద్దీన్, గయాసుద్దీన్,అర్షద్, వహాబ్ బబ్బూ ఇమ్రాన్ అలీ,విజయ్ దానిలా,రషద్,రజనీ, సంతోషి,సనా, నర్సవ, భవాని ,బీజాన్ బి తో పాటు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పలువురు ఆసరా!

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాసుల బాధ రేణుక కీర్తిశేషులు ఎల్లయ్య,ల కుమార్తె శ్రేయ వివాహానికి పంజామహేందర్ పుస్తే మట్టెలు, చల్మేటి నరేందర్ 10వేలు, కంటారెడ్డి తిరుపతిరెడ్డి,5వేలు కొమ్మటసొమ్మ బాబు5వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని కొందరు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. వారి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మదన్ మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే , మాజీ మంత్రి....తన్నీరు హరీష్ రావు....

**పార్టీలకు అతీతంగా పని చేయాలి....**

**ప్రత్యేక తెలంగాణ కోసం కృషి చేసిన నాయకుడు......**

**సిద్ధిపేట అభివృద్ధిలో ఆయనదే కీలక పాత్ర ....**

**100 పడకల ఆసుపత్రిని తెచ్చిన గొప్ప నాయకుడు.....**

**మదన్ మోహన్ సేవలు శాశ్వతంగా సిద్ధిపేట చరిత్రలో నిలవాలి....**



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

జిల్లా కేంద్రంలోని విక్టరీ చౌరస్తా వద్ద గల పార్క్ ప్రాంగణం లో సిద్ధిపేట మాజీ ఎమ్మెల్యే దివంగత ఆనంతుల మదన్ మోహన్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే ,మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, వరంగల్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి మదన్ మోహన్ విగ్రహాన్ని ఆదివారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదన్ మోహన్ 93వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ మంజూరు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల కు మదన్ మోహన్ పేరు కు పెట్టేలా కృషి చేస్తానని అన్నారు. రాజకీయాల కంటే వ్యక్తులు వ్యక్తులు చేసిన కృషి గొప్పదన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఎన్నికలో మదన్ మోహన్ ను గెలిపించారని ,మలిదశ ఉద్యమం ఎన్నికల్లో కేసీఆర్ ను గెలిపించారన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో తెలంగాణ ఉద్యమాన్ని వారు గొప్పగా నడిపారని గుర్తు చేశారు. సిద్దిపేట కు కేసీఆర్ కు, సిద్దిపేట కు మదన్ మోహన్ కు విడదీయరాని సంబంధం ఉందన్నారు. పార్టీలు, రాజకీయాలు శాశ్వతం కాదు.. వ్యక్తులు చేసిన సేవలే శాశ్వతం అని చాటి చెప్పడమే సిద్దిపేట విజన్ అన్నారు. సిద్దిపేటకు సేవ చేసిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక రాజకీయ నేతగా కాకుండా ఒక వ్యక్తిగా మదన్ మోహన్ తనదైన శైలిలో సిద్దిపేటకు సేవ చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో మదన్ మోహన్ అనాడు విశేషంగా కృషి చేశారన్నారు. మదన్ మోహన్ ను స్ఫూర్తితో కేసీఆర్ ఉద్యమించి ఏకంగా తెలంగాణనే సాకారం చేశారన్నారు. స్వరాష్ట్రం సాకారమైపుడు మదన్ మోహన్ ఉంటే ఎంతో సంతోషించేవారని చెప్పారు. సిద్దిపేట అభివృద్ధి గురించి దేశ, విదేశాల్లో ప్రశంసలు దక్కుతుంటే మదన్ మోహన్ ఆత్మ సంతోషిస్తూ ఉండొచ్చునని అన్నారు. ఆయన వేరే పార్టీలో పని చేశారు. మదన్ మోహన్ సేవలను పార్టీలకు అతీతంగా గుర్తించాలని , ఆయన కృషి శాశ్వతంగా సిద్దిపేట చరిత్రలో నిలవాలని చెప్పి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా పని చేసి పెట్టడమే సిద్దిపేట నాయకుల విజన్ గా ఉండాలనేది నా తపన అని చెప్పారు. ఆ రోజుల్లో సిద్దిపేటలో 100 పడకల ఆసుపత్రిని తెచ్చిన గొప్ప నాయకుడు మదన్ మోహన్ అని గొప్పగా చెప్పారు. సిద్దిపేట మెడికల్ కాలేజీ కి మదన్ మోహన్ పేరు పెట్టేలా సీఎం కి ఉత్తరం రాస్తానని చెప్పారు.



